సినీ అండ్ టీవీ ఔట్‌డోర్ యూనియన్ అధ్యక్షుడిపై దాడి

బంజారాహిల్స్, ఫిబ్రవరి 2: తెలుగు సినీ అండ్ టీవీ ఔట్‌డోర్ యూనియన్ అధ్యక్షుడిపై దాడికి యత్నించారు. ఈ సంఘటన జూబ్లీహిల్స్ పోలీస్‌స్టేషన్ పరిధిలో చోటుచేసుకున్నది. వివరాల్లోకి వెళ్తే.. జనవరి 26న శ్రీ కృష్ణానగర్‌లోని యూనియన్ కార్యాలయం వద్ద మాట్లాడుకుంటూ నిలబడిన అధ్యక్షుడు సీహెచ్ కిశోర్‌బాబు వద్దకు కోశాధికారి వెంకి నేని సురేశ్, మాజీ అధ్యక్షుడు మెట్లు వెంకటేశ్వర్లు వచ్చారు. ఇరువర్గాల మధ్య యూని యన్ లెక్కల గురించి వాగ్వాదం ప్రారంభమయింది. దీంతో కార్యదర్శి హుమాయున్ అలీకి కాల్‌చేసి.. సురేశ్, తదితరులు తమపై దాడి చేస్తున్నారంటూ చెప్పారు. దీంతో అ క్కడకు చేరుకున్న హుమాయున్, అతని అనుచరులు కిశోర్ బాబుతో పాటు ఇతర వ్యక్తులపై దాడికి దిగి.. అంతుచూస్తామని బెదిరించారు. దీంతో పోలీసులు అక్కడకు చేరుకుని పరి స్థితిని చక్కదిద్దేందుకు యత్నించగా వినకుండా తీవ్రస్థాయిలో బూతులు తిట్టారు. ఈ వ్యవ హారంపై కిశోర్‌బాబు పోలీసులకు ఫిర్యాదు చేయగా కోర్టు అనుమతితో ఆదివారం హుమాయున్ అలీ, అతని అనుచరులపై కేసు నమో దు చేసి దర్యాప్తు చేపట్టారు.

అమెరికాలో ఉద్యోగం పేరుతో మోసం

బంజారాహిల్స్, ఫిబ్రవరి 2: అమెరికాలో ఉద్యోగం ఇప్పిస్తానం టూ నమ్మించి మోసం చేసిన వ్యక్తులపై బంజారాహిల్స్ పోలీసులు కేసు నమోదు చేశారు. వివరాల్లోకి వెళ్తే.. బంజా రాహిల్స్ రోడ్ నం. 12లోని సయ్యద్‌నగర్‌లో నివాసం ఉంటున్న ఎండీ.అజారుద్దీన్ అనే యువకుడికి టోలీచౌకికి చెందిన అజీజ్ అనే వ్యక్తి జాఫర్ ఖాన్ రిజ్వీ అనే వ్యక్తిని పరి చయం చేశాడు. తాను అమెరికాలో ఉద్యోగం చేసి వచ్చానని, తనకు అనేకమందితో పరి చయాలు ఉన్నాయని రిజ్వీతో పాటు అతడి భార్య అజ్రా ఫాతిమా నమ్మబలికారు. అమె రికాలో ఉ ద్యోగం ఇప్పిస్తానంటూ నమ్మించడంతో పాటు రెండు దఫాలుగా రూ.1.10 లక్షలు ఇచ్చాడు. టెక్సాస్‌లోని ఓ హోటల్‌లో ఉద్యోగం ఖరారు అయిందని త్వరలోనే వీసా వస్తుందని గత కొన్ని నెలల నుంచి సాగదీస్తున్నాడు. దీంతో అనుమానం వచ్చి గట్టిగా నిల దీయడంతో ముఖం చాటేయడంతో పాటు బెదిరింపులకు పాల్పడుతున్నారు. దీంతో బాధితుడు ఆదివారం పోలీసులకు ఫిర్యాదు చేయగాకేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు.

ఆర్థిక ఇబ్బందులతో వ్యక్తి ఆత్మహత్య

జూపల్లి రమేశ్(ఫైల్)

కేసర, ఫిబ్రవరి 2 : ఆర్థిక ఇబ్బందులతో ఓ వ్యక్తి ఆత్మ హత్య చేసుకున్నాడు. ఈ సంఘటన కేసర పోలీస్‌స్టేషన్ పరి ధిలో చోటు చేసుకున్నది. పోలీసుల కథనం ప్రకారం.. కేసర మండల కేంద్రానికి చెందిన జూపల్లి రమేశ్.. కొంతకాలంగా ఆర్థికంగా ఇబ్బంది పడుతున్నాడు. రోజు రోజుకు ఆర్థిక ఇబ్బందులు ఎక్కువ కావడం తో రమేశ్ పురుగులమందు తాగి ఆత్మహత్యకు యత్నించాడు. గమనించిన కుటుంబ స భ్యులు ఓ ప్రైవేట్ దవాఖానకు తరలించగా.. చికిత్స పొం దుతూ మృతి చెందాడు. మృతుడి కూతురు మహేశ్వరి ఫిర్యా దు మేరకు పోలీసులు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేపట్టారు.

మద్యం మత్తులో కానిస్టేబుల్‌పై దాడి

వెంగళరావునగర్, ఫిబ్రవరి 2: మద్యం మత్తులో ఓ యువకుడు విధుల్లో ఉన్న కానిస్టే బుల్‌పై దాడికి పాల్పడ్డాడు. మధురానగర్ పోలీసుల కథనం ప్రకారం..మధురానగర్‌కు చెందిన ఓసింగ్(23) మద్యం మత్తులో తన తల్లిదండ్రులతో గొడవ పడ్డాడు. దీంతో అతని తండ్రి సంజయ్ సింగ్ డయల్ 100కు ఫోన్ చేయగా.. మధురానగర్ గస్తీ పోలీ సులు అక్కడికి చేరుకున్నారు. గొడవ చేస్తున్న ఓసింగ్‌ను కానిస్టేబుల్ సవిన్‌గౌడ్ తన ట్యాబ్‌లో వీడియో చిత్రీకరిస్తుండగా.. మద్యం మత్తులోఉన్న అతను కానిస్టేబుల్ వద్ద ఉన్న ట్యాబ్‌ను లాక్కుని.. దాడికి పాల్పడ్డాడు. ఈ మేరకు పోలీసులు ఓసింగ్‌ను అరెస్ట్ చేసి రిమాండ్‌కు తరలించారు.

వాకింగ్, క్రీడలతోనే సంపూర్ణ ఆరోగ్యం

ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత

ఆరోగ్యరన్ వాల్‌పోస్టర్‌ను ఆవిష్కరిస్తున్న ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత, తదితరులు

రవీంద్రభారతి, ఫిబ్రవరి 2 : యువతీయు వకులు ప్రతి రోజు వాకింగ్, రన్నింగ్, క్రీడల్లో పాల్గొని సంపూర్ణ ఆరోగ్యంగా ఉండాలని ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత అన్నారు. మార్చి 2న జరిగే రాచకొండ రన్నర్స్ నిర్వహించబోయే 'ఆ రోగ్య రన్' వాల్‌పోస్టర్‌ను ఆదివారం బీసీ విద్యార్థి సంఘం రాష్ట్ర అధ్యక్షుడు నరసింహానా యక్, హైదరాబాద్ మార్కెట్ కమిటీ మాజీ డైరె క్టర్ రాముయాదవ్ ఆధ్వర్యంలో ఎమ్మెల్సీ కవిత ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ .. యువత, విద్యార్థులు ప్రతి రోజు వాకింగ్, రన్నింగ్, కీడల్లో పాల్గొని సంపూ ర్ణ ఆరోగ్యంగా ఉండి..చదువుల్లో రాణించాలని సూచించారు. యువతతోనే దేశ భవిష్యత్ ఆధా రపడి ఉందని తెలిపారు. అందుకే యువత ఎలాంటి దురలవాట్లు లేకుండా క్రమశిక్ష ణతో ఆరోగ్య సూత్రాలు పాటిస్తే భవిష్యత్‌లో ఉన్నత శిఖరాలకు ఎదుగుతారని పేర్కొన్నారు. కార్యక్రమంలో అనూష, రవి, వినయ్‌నాయక్, లావణ్య, నితిన్, తదితరులు పాల్గొన్నారు.

నుమాయిష్‌లో స్వల్ప గొడవ..

ఇరువర్గాలు పరస్పరం దాడి.. పలువురికి గాయాలు.. కేసులు నమోదు

సుల్తాన్‌బజార్, ఫిబ్రవరి 2 : నుమాయిష్ లోపల కొందరు స్టాల్ హోల్డర్లు శుక్రవారం స్వ ల్ప విషయమై ఎగ్జిబిషన్ సిబ్బందిపై చేయి చేసుకోగా.. శనివారం అర్ధరాత్రి నుమాయిష్ 1నంబర్ గేట్ వెలుపల స్టాల్ హోల్డర్లకు,స్థాని కుల మధ్య ఘర్షణ జరిగి ఇరువర్గాలు పర స్పరం దాడి చేసుకొని రాళ్లు రువ్వుకున్నారు. దీంతో స్థానికంగా తీవ్ర ఉద్రిక్తత చోటు చేసు కుంది. సమాచారం అందుకున్న పోలీసులు ఇరువర్గాలను సముదాయించి.. దాడికి పాల్పడిన ఇరువర్గాలపై కేసులు నమోదు చేశారు.

ఎగ్జిబిషన్ గ్రౌండ్‌లో కొనసాగుతున్న 84వ అఖిల భారత ప్రదర్శన(నుమాయిష్)కు లోప ల, వెలుపల పోలీసులు పటిష్ట బందోబస్తును ఏర్పాటు చేసి ఎప్పటికప్పుడు పర్యవేక్షిస్తున్నా రు. అలాగే..ఎగ్జిబిషన్ సొసైటీ తరపున నుమా యిష్‌లో ప్రైవేట్ సెక్యూరిటీ ఏజెన్సీ సిబ్బంది తోపాటు ఎగ్జిబిషన్ సొసైటీకి అనుబంధంగా వా లంటీర్లు పని చేస్తున్నారు. శుక్రవారం రాత్రి నుమాయిష్‌లోని ఓ స్టాల్‌లో బయటి నుంచి వచ్చిన వ్యక్తులతో గొడవ జరిగింది. విషయ ం తెలుసుకునేందుకు అక్కడికి వెళ్ళిన ఎగ్జిబిషన్ సిబ్బందిపై స్టాల్ నిర్వాహకులు దాడి చేశారు. దీంతో నుమాయిష్‌లోని పోలీస్ ఔట్ పోస్టులో బాధిత ఎగ్జిబిషన్ సిబ్బంది ఫిర్యాదు చేశారు. శనివారం రాత్రి నుమా యిష్ గేట్ నంబర్ 1 నుంచి బయటికి వచ్చిన కొందరు స్టాల్ హోల్డర్‌లు ద్విచక్ర వాహనంపై వెళ్తుండగా అక్కడే ఉన్న స్థానిక యువకుల మధ్య జరిగిన స్వల్ప వివాదంతో పరస్పరం దాడులు చేసుకున్నారు. రంగంలోకి దిగిన అబిడ్స్ ఏసీపీ చంద్ర శేఖర్, బేగంబజార్ ఇన్ స్పెక్టర్ విజయ్‌కుమార్‌లు ఇరు వర్గాలను సముదాయించి బేగంబజార్ పోలీస్‌స్టేషన్‌కు తరలించారు. సీసీ కెమెరాల ఆధారంగా ఘ ర్షణకు జరిగిన తీరును పోలీసులు పరిశీలిం చి..ఇరు వర్గాలపై కేసులు నమోదు చేశారు. దాడిలో గాయపడిన వారిని వైద్య చికిత్సల నిమిత్తం ఉస్మానియా ద వాఖానకు తరలిం చారు. నుమాయి ష్‌లో వరుసగా జరుగు తున్న ఘటనలతో సందర్శకులు, స్టాళ్ల నిర్వా హకులు,స్థానిక ప్రజలు తీవ్ర ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. సకాలంలో ఘటనా స్థలానికి చేరుకొని చిన్న ఘర్షణ పెద్దది కాకుం డా చర్యలు చేపట్టిన అబిడ్స్ ఏసీపీని, ఇన్‌స్పెక్టర్ విజయ్ కుమార్‌ల పనితీరును పలువురు ప్రశంసించారు.

గుర్తుతెలియని వ్యక్తి మృతి

కాచిగూడ,ఫిబ్రవరి 2: అనారోగ్యంతో వ్యక్తి మృతి చెందాడు. కాచిగూడ ఎస్సై పి.రవి కుమార్ తెలిపిన వివరాల ప్రకారం.. గుర్తుతె లియని వ్యక్తి(40)కాచిగూడ రైల్వేస్టేషన్ పార్కింగ్ సమీపంలో గల ఫుట్‌పాత్‌పై ఆదివా రం అనారోగ్యంతో మృతి చెందాడు. సమా చారం అందుకున్న పోలీసులు ఘటనా స్థలా నికి చేరుకొని మృతదేహాన్ని పోస్ట్‌మార్టం నిమిత్తం ఉస్మానియా దవాఖాన మార్చురికి తరలించారు. మృతుని ఒంటిపై గోధుమ రం గు చొక్క, కాకిరంగు ప్యాంట్ ధరించి ఎత్తు 5.4ఉన్నట్లు తెలిపారు. వివరాల కోసం 8712660543లో సంప్రదించాలన్నారు.

మందు బాబులపై కేసులు

కాచిగూడ, ఫిబ్రవరి 2: మద్యం సేవించి వాహనాలు నడిపిన మందు బాబులపై కాచి గూడ ట్రాఫిక్ పోలీసులు కేసులు నమోదు చేశారు. ట్రాఫిక్ ఇన్‌స్పెక్టర్ ఎ.శ్రీనివాస్ ఆధ్వ ర్యంలో శనివారం రాత్రి లింగంపల్లి ఎక్స్‌రోడ్ సమీపంలో ట్రాఫిక్ సిబ్బందితో కలిసి డ్రంక్ అండ్ డ్రైవ్ తనిఖీలు నిర్వహించారు. మద్యం సేవించి వాహనాలు నడుపుతున్న 10 మంది ద్విచక్ర వాహనదారులపై కేసులు నమోదు చేశారు. ఇన్‌స్పెక్టర్ శ్రీనివాస్ మాట్లాడుతూ.. వాహనదారులు కుటుంబసభ్యులను దృష్టిలో పెట్టుకొని వాహనాలను నడపాలని అన్నారు.

మార్మోగిన కొమురవెల్లి

- మూడో ఆదివారానికి భారీగా తరలివచ్చిన జనం
- మొక్కులు చెల్లించుకున్న 30వేల మంది భక్తులు
- ప్రొటోకాల్ విషయంలో ఆలయ వర్గాలకు, పోలీసులకు వాగ్వాదం?

మల్లన్న ఆలయం మహామండపంలో పట్నం వేసి మొక్కు చెల్లించుకుంటున్న భక్తులు

చేర్యాల, ఫిబ్రవరి 2: సిద్దిపేట జిల్లా కొముర వెల్లి మల్లికార్జునస్వామి బ్రహ్మోత్సవాల సంద ర్భంగా ప్రతి ఆదివారం స్వామివారిని దర్శించు కునేందుకు భక్తులు భారీగా తరలివస్తున్నారు. మల్లన్న దర్శనంతో భక్తులు మంత్రముగ్ధులవు తున్నారు. మూడో ఆదివారం స్వామివారి నామస్మరణలతో మల్లన్న క్షేత్రం మార్మోగింది. ఆదివారం సందర్భంగా 30వేల మంది భక్తులు మొక్కులు చెల్లించుకున్నట్లు వర్గాలు తెలి పాయి. శనివారం రాత్రి క్షేత్రానికి చేరుకున్న భక్తులు ఆదివారం వేకువజామున నిద్రలేచి పవిత్ర స్నానం ఆచరించి స్వామివారి దర్శనం కోసం క్యూలో వేచి ఉన్నారు. స్వామి వారి దర్శనం అనంతరం గంగరేగుచెట్టు వద్ద ముడు పులు, మహామండపంలో పట్నాలు వేయించి మొక్కులు తీర్చుకున్నారు. అమ్మవార్లకు ఒడి బియ్యం, మల్లన్నకు అభిషేకం, అర్చన తదితర పూజలు నిర్వహించడంతో పాటు గుట్టపై ఉన్న ఎల్లమ్మకు ఒడిబియ్యం పోసి బోనం సమర్పిం చుకున్నారు.

ఈ సందర్భంగా భక్తులకు ఎలాం టి సమ స్యలు తలెత్తకుండా ఈవో రామాంజనేయులు, ఏఈవో బుద్ధి శ్రీనివాస్, సూపరింటెండెంట్లు శ్రీరాములు, సురేందర్‌రెడ్డి,ఆలయ ప్రధానార్చ కుడు మహాదేవుడి మల్లికార్జున్, పాలక మం డలి సభ్యులు, సిబ్బంది, అర్చకులు, ఒగ్గు పూ జారులు భక్తులకు సేవలందించారు. హుస్నా బాద్ ఏసీపీ సతీశ్, చేర్యాల సీఐ శ్రీను, కొము రవెల్లి ఎస్సై రాజు ఆధ్వర్యంలో పోలీసులు బందోబస్తు నిర్వహించారు.

ఆలయ వర్గాలకు, పోలీసులకు వాగ్వాదం?

కొమురవెల్లి మల్లన్న దర్శనం కోసం భక్తులను ఇతరమార్గాల నుంచి తీసుకువస్తున్నారనే అం శంపై ఆలయ అధికారులు, కొమురవెల్లి పోలీ సులకు వాగ్వాదం జరిగింది. ప్రతి ఆదివారం ఆలయ క్యూ నుంచి కాకుండా ఇతర మార్గాల నుంచి పోలీసులు ప్రొటోకాల్ పేరిట పలువు రిని తీసుకువస్తుండడంతో సిబ్బంది కొందరు అభ్యంతరం వ్యక్తం చేశారు. దీంతో తాము దర్శ నాలకు రాలేదని, ప్రొటోకాల్ మేరకు డ్యూటీ చేస్తున్నామని సదరు అధికారి కొమురవెల్లి ఎస్సై రాజు మధ్య వాగ్వాదం జరిగింది.

టీ - హబ్‌లో 'బ్రెయిన్ ఫిట్‌నెస్' టెక్నాలజీ ఆవిష్కరణ

కొండాపూర్, ఫిబ్రవరి 2 : మానసిక స్పష్టతను పెంచడానికి, ఒత్తిడిని తగ్గిం చడానికి, సమగ్ర ఆరోగ్యానికి బ్రెయిన్ ట్యూప్ ఎంతో ఉపయోగకరంగా ఉం టుందని బ్రెయిన్ ట్యూప్ సంస్థ వ్యవస్థాపకుడు, సహ సీఈఓ డాక్టర్ ప్యాట్రిక్ పోర్టర్ అన్నారు. ఆదివారం నాలెడ్జ్‌సిటీలోని టీ – హబ్‌లో నిర్వహించిన కార్య క్రమంలో ఆయన కజకిస్థాన్ గౌరవ కాన్సుల్ నవాబ్ మీర్ నాసిర్ అలీఖాన్‌తో కలిసి బ్రెయిన్ ట్యూప్ రూపొందించిన 'బ్రెయిన్ ఫిట్‌నెస్' టెక్నాలజీని ఆవిష్కరించారు. వారు మాట్లాడుతూ... మానసిక ఒత్తిడిని తగ్గించి, స్పష్టత పెంపొం దించడంలో ఈ టెక్నాలజీ ఎంతగానో ఉపయోగపడుతుందన్నారు. ఈ కార్య క్రమంలో న్యూరాలజిస్ట్ డాక్టర్ ఓం ప్రకాశ్ తదితరులు పాల్గొన్నారు.

హెచ్‌సీయూలో ముగిసిన ఐసీడీపీబీబీ సదస్సు

ఐసీడీసీబీబీ సదస్సుకు హాజరైన ప్రతినిధులు

కొండాపూర్, ఫిబ్రవరి 2 : గచ్చిబౌలిలోని హైదరాబాద్ సెంట్రల్ యూనివర్సిటీలో మూడు రోజులుగా కొనసాగుతున్న ఇంటర్నేషనల్ కాన్ఫరెన్స్ అన్ డెవలప్‌మెంట్స్ ఇన్ ప్లాంట్ బయా లజీ అండ్ బయోటెక్నాలజీ (ఐసీడీపీబీబీ –2025) ఆదివా రంతో ముగిసింది. మొక్కల జీవశాస్త్రం, బయోటెక్నాలజీలో పురో గతిపై చర్చించడానికి ప్రపంచం నిపుణులను ఈ సదస్సు వేదికగా నిలిచింది. వర్సిటీ స్కూల్ ఆఫ్ లైఫ్ సైన్సెస్, ప్లాంట్ సైన్సెస్ విభాగం, క్విలోక్వియంల సంయుక్త ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ సదస్సులో భారత్‌తో పాటు విదేశాల నుంచి విచ్చేసిన ప్రము ఖ శాస్త్రవేత్తలు, పరిశోధకులు, యువత ప్లాంట్ సైన్సెస్, బయోటె క్నాలజీలోని అత్యాధునిక పరిశోధనలపై చర్చలు, ఉపన్యాసాలు, మౌఖిక, పోస్టర్లను ప్రదర్శించారు. వర్సిటీ వీసీ ప్రొఫెసర్ బీజే రావు, ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఉన్నత విద్యా కౌన్సిల్ వైస్ చైర్‌పర్సన్ ప్రొఫెసర్ పీ ఉమా మహేశ్వరి పాల్గొన్నారు.

నేలపై పర్యాటకులు..

కాంగ్రెస్ పాలనలో పార్కులు కూడా అభివృద్ధికి నోచుకోవడంలేదు.. పచ్చదనం కరువై, చెత్త, ఇతర వ్యర్థాలు దర్శనమిస్తున్నాయి. ఇందులో భాగంగా ఆదివారం ట్యాంక్‌బండ్ వద్ద పార్కులో బెంచీలు విరిగిపోయి మరమ్మతులకు నోచుకోకపోవడంతో పర్యాటకులు నేలపైనే కూర్చుకుని సేదతీరుతున్నారు.

వేర్వేరు రోడ్డు ప్రమాదాల్లో

ముగ్గురు మృతి

పలువురికి తీవ్రగాయాలు

మూలమలుపు వద్ద బైక్‌పై నుంచి పడి యువకుడు..

బన్నీయాదవ్ (ఫైల్)

శామీర్‌పేట, ఫిబ్రవరి 2 : రోడ్డు ప్రమాదంలో ఒకరు మృతి చెందగా, మరో ఇద్దరికి తీవ్ర గాయాలయ్యాయి. ఈ సంఘటన శామీర్‌పేట పోలీస్ స్టేషన్ పరిధిలో ఆదివారం చోటు చేసుకున్న ది. పోలీసులు, స్థానికుల కథనం ప్రకారం... మూడుచింతల పల్లి మండలం, కేశవరం గ్రామానికి చెందిన బన్నీయాదవ్(21) , మణిదీప్, మధులు చిన్ననాటి స్నేహితులు. ఈ ముగ్గురు తుర్కపల్లి పారిశ్రామికవాడలోని ఓ కంపెనీలో రోజువారి కూలీ లుగా పనిచేస్తున్నారు. పనికి వెళ్లేందుకు బన్నీ, మణిదీప్‌లు పల్సర్ 220 బైక్స్‌ను కొనుగోలు చేశారు. ఆదివా రం సెలవురోజు కావడంతో ముగ్గురు కలిసి మణిదీప్ బైక్‌పై మూడు చింతల పల్లి మండల కేంద్రానికి వెళ్లి తిరిగి కేశవరానికి వస్తున్నారు. బైక్‌ను బన్నీయాదవ్ నడుపుతుం డగా గ్రామ శివారు ప్రాంతంలోని మూలమలుపు వద్ద ఒక్కసారిగా కింద పడిపోయారు. ఈ ప్రమాదంలో బన్నీయాదవ్ తలకు తీవ్రగాయాలు కావడంతో అక్కడికక్కడే మృతి చెందాడు. మధుకు రెండు కాళ్ళు విరిగిపోగా మణిదీప్‌కు తీవ్ర గాయాలయ్యా యి. సమాచారం అందు కున్న పోలీసులు మృతదేహాన్ని స్వాధీనం చేసుకుని, గాయపడినవారిని చికిత్స నిమిత్తం ఆర్ వీఎం ఆస్పత్రికి తరలించారు. మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం మార్చురీకి తరలించారు. ఈ మేరకు పోలీసులు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు.

ట్రాలీ ఢీకొని సాఫ్ట్‌వేర్ ఉద్యోగి..

ప్రతిభాచంద్ (ఫైల్)

శేరిలింగంపల్లి, ఫిబ్రవరి 2 : ఉద్యోగం నుంచి వస్తుండగా రాంగ్‌రూట్‌లో వచ్చిన ట్రాలీఆటో ద్విచక్రవాహనాన్ని ఢీకొట్ట డంతో ఓ సాఫ్ట్‌వేర్ ఉద్యోగి మృతిచెందాడు. ఈ సంఘటన గచ్చి బౌలి పోలీస్‌స్టేషన్ పరిధిలో చోటుచేసుకున్నది. పోలీసులు తెలి పిన వివరాల ప్రకా రం...కొండాపూర్ మసీద్‌బండా పీజీ హాస్ట ల్‌లో నివసించే ప్రతిభాచంద్ (25) గచ్చిబౌలిలోని ఐటీ కారిడా ర్‌లో సాఫ్ట్‌వేర్ ఇంజినీర్‌గా విధులు నిర్వర్తిస్తున్నాడు. ఆదివారం తెల్లవారుజామున 3 గంటల ప్రాంతంలో ప్రతిభాచంద్ రాయ ల్‌ఇన్‌ఫీల్డ్‌పై గచ్చిబౌలి కార్యాలయం నుంచి విధులు ముగించుకొ ని మసీదుబండా వైపు వెళ్తున్నాడు. మార్గమధ్యలో గచ్చిబౌలి స్టేడియం ముందు రాంగ్‌రూ ట్‌లో వచ్చిన పాలప్యాకెట్ల లోడ్ కలిగిన ఆటోట్రాలీ ఢీకొట్టింది. ఈ సంఘటనలో తీవ్రగాయా లైన ప్రతిభాచంద్‌ను సమీపంలోని ఓ ప్రైవేట్ దవాఖానకు తరలించగా అప్పటికే అతడు మృతి చెందినట్లు వైద్యులు ధ్రువీకరించారు. పోస్టుమార్టం నిమిత్తం మృతదేహాన్ని ఉస్మానియా మా ర్చురీకి తరలించారు. ప్రమాదానికి కారణమైన ఆటోడ్రైవర్‌ను పోలీసులు అదుపులోకి తీసు కొని కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేపట్టారు.

ట్రాన్స్‌పోర్టు వాహనం ఢీకొని మహిళ ..

హయత్‌నగర్, ఫిబ్రవరి 2 : రోడ్డు ప్రమాదంలో ఓ మహిళ మృతి చెందింది. ఈ సంఘ టన హయత్‌నగర్ పోలీస్ స్టేషన్ పరిధిలో ఆదివారం చోటుచేసుకున్నది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం..కాటేదాన్, టీఎన్జీఓస్ కాలనీకి చెందిన పోతులగుడి నాగమ్మ(45), కూతురు, మనుమరాలుతో కలిసి ద్విచక్రవాహనంపై హయత్‌నగర్ నుంచి ఎల్బీనగర్ వైపుకు బయలుదేరారు. మార్గమధ్యలో హయత్‌నగర్‌లోని ఇండియన్ ఓవర్సీస్ బ్యాంక్ ఎదుట వెనకవైపు నుంచి అతివేగం దూసుకొచ్చిన నవత ట్రాన్స్‌పోర్టుకు చెందిన వాహనం (ఏపీ16 టీజీ5926) బైక్‌ను ఢీకొట్టింది. ఈ ఘటనలో బైక్‌పై నుంచి నాగమ్మ ఎగిరి కిందపడగా పైనుంచి లారీ వెళ్లింది. దీం తో నాగమ్మ అక్కడికక్కడే మృతిచెందింది. మృతురాలి మనుమరాలు కింద పడడంతో స్వల్పంగా గాయపడింది. వెంటనే ఆమెను చికిత్స నిమిత్తం ఆస్పత్రికి తరలించారు. విషయం తెలుసుకున్న పోలీసులు ఘటనా స్థలానికి చేరుకుని మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం ఉస్మానియా మార్చురీకి తరలించారు. హయత్‌నగర్‌లో విజయవాడ జాతీయ రహ దారి విస్తరణ పనులు జరుగుతుండడంతో ప్రమాద స్థలం వద్ద గంటపాటు ట్రాఫిక్ జామ్ నెల కొంది. ఈ మేరకు పోలీసులు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు.

ఇంట్లో సజీవ దహనం..

సాయిసత్య శ్రీనివాస్ (ఫైల్)

బాలానగర్, ఫిబ్రవరి 2 : బాలానగర్‌లో ఓ ఇంట్లో ఆది వారం తెల్లవారుజామున అనుమానాస్పదంగా మంటలు చెలరేగి ఓ వ్యక్తి సజీవ దహనం అయ్యాడు. ఈ సంఘటన బాలానగర్ పోలీస్ స్టేషన్ పరిధిలో చోటు చేసుకున్నది. సీఐ నర్సింహారాజు తెలిపిన వివరాల ప్రకారం..ఏపీ రాష్ట్రం, రాజ మండ్రికి చెందిన జలగం సాయి సత్య శ్రీనివాస్ (30) రెండేళ్ళ క్రితం ఓ యువతిని ప్రేమించి పెళ్లి చేసుకున్నాడు. ఇరు కుటుంబాలవారు వారి పెళ్లిని అంగీకరించలేదు. దీంతో శ్రీనివాస్ బాలానగర్ డివిజన్, దామోదరం సంజీవయ్యకా లనీలో నివాసముంటూ పటాన్‌చెరు రుద్రారంలో ఓ కెమికల్ కంపెనీలో పని చేస్తున్నాడు. అతడి భార్య విజయనగరంలో నివాసముంటూ కాపురానికి రావడం లేదు....మరో వైపు ఆర్థిక ఇబ్బందులు వెంటాడుతున్నా యి . అప్పుల బాధలు అధికం కావడంతో అతను ఆత్మహత్యకు పాల్పడి ఉంటాడా..? నిద్రలో ఉండగా ప్రమాదవశాత్తు మంటలంటుకున్నాయా?..లేదా విద్యు త్‌షాక్‌కు గురయ్యాడా ? అనే కోణంలోను దర్యాప్తు చేపట్టారు.

వివాహిత అదృశ్యం

రశ్మీఆనంద్

దుండిగల్,ఫిబ్రవరి2: భర్తతో తలెత్తిన విబేధాలతో సోదరుడి ఇంటికి వచ్చిన వివాహిత అదృశ్యమైన సంఘటన సూరారం పోలీస్ స్టేషన్ పరిధిలో ఆలస్యంగా వెలుగులోకి వచ్చింది.పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం...ఒడిశాకు చెందిన రాజమాలి బతుకుదెరువు కోసం నగరానికి వలసవచ్చి నగరశివారు సుభాశ్‌నగర్ డివిజన్ పరి ధిలోని సూరారం కాలనీ, పాండుబస్తీలో కుటుంబసభ్యులతో కలిసి నివాసం ఉంటున్నాడు. పెయింటర్‌గా పనిచేస్తూ కుటుంబాన్ని పోషిం చుకుంటున్నాడు. ఈ క్రమంలో రాజమాలి సోదరి రశ్మీఆనంద్ సొంతగ్రామంలోని తన భర్తతో గొడవపడి తల్లితో కలిసి అన్నవద్దకు వచ్చి ఉంటుంది.అప్పటి నుంచి జీడిమెట్ల ఇండస్ట్రియల్ ఏరియాలోని ఓ పరిశ్రమలో పనిచేస్తుంది. ఈ నేపథ్యంలో ఈ ఏడాది జనవరి 30న కంపెనీలో పనికి వెళ్లిన రశ్మీఆనంద్ సాయంత్రమవుతున్నా తిరిగి ఇంటికి చేరుకోలేదు. దీంతో ఆందోళనకు గురైన రాజమాలి తన సోదరి ఆచూకీ కోసం పరిసర ప్రాంతా ల్లో వెతకడంతో పాటు బంధువులు, స్నేహితుల ఇండ్లల్లో ఆరా తీశారు. అయినప్పటికీ ఫలితం లేకపోవడంతో ఆదివారం సాయంత్రం పోలీసులకు ఫిర్యాదు చేశారు.

ఇంటర్ విద్యార్థిని ..

బాలఅక్షయ(ఫైల్)

దుండిగల్: ఇంటర్ విద్యార్థిని అదృశ్యమైన ఘటన సూరారం పోలీస్‌స్టేషన్ పరిధిలో ఆలస్యంగా వెలుగులోకి వచ్చింది. స్థాని కులు తెలిపిన వివరాల ప్రకా రం..కుత్బుల్లాపూర్ సర్కిల్, సుభా శ్‌నగర్ డివిజన్ పరిధి, సూరారంకాలనీ, సాయిబాబానగర్‌లోని ఆర్‌వీ మోడల్‌స్కూల్ సమీపంలో నివాసముంటున్న శంకర్ కుమార్తె బాలఅక్షయ చింతల్‌లోని ఓ ప్రైవేట్ జూనియర్ కళాశా లలో ఇంటర్ మొదటి సంవత్సరం చదువుతుంది. ఈ క్రమంలో ఈ ఏడాది జనవరి 30న రోజు మాదిరిగానే కళాశాలకు వెళ్లిన బాల అక్షయ సాయంత్రం తిరిగి ఇంటికి చేరుకోలేదు. ఆందోళ నకు గురైన కుటుంబ సభ్యులు బాలఅక్షయ ఆచూకీకోసం బంధు వులు, స్నేహితుల ఇండ్లల్లో ఆరా తీశారు. అయినప్పటికీ ఫలితం లేకపోవడంతో సూరారం పోలీసులను ఆశ్రయించి ఫిర్యాదు చేశారు.

పట్టాలపై గుర్తుతెలియని వ్యక్తి ఆత్మహత్య

మారేడ్‌పల్లి, ఫిబ్రవరి 2: గుర్తుతెలియని వ్యక్తి రైలు పట్టాలపై పడి ఆత్మహత్య చేసుకున్న సంఘటన సికింద్రాబాద్ రైల్వే పోలీసు స్టేషన్ పరిధిలో చోటు చేసుకుంది. రైల్వే పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం సికింద్రాబాద్ రైల్వే స్టేషన్ ప్లాట్ ఫారం నంబర్ 10లో ఆదివారం ఉదయం గుర్తుతెలియని వ్యక్తి తనకు తానుగా వచ్చి రైలు ట్రాక్‌పై పడి ఆత్మహత్యకు పాల్ప డ్డారు. సమాచారం అందుకున్న పోలీసులు సంఘటన స్థలానికి చేరుకొని మృతదేహాన్ని పోస్టు మార్టం నిమిత్తం గాంధీ మార్చురీకి తరలించారు. కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తు న్నారు. మృతుడి వయసు సుమారు 30–35 ఉంటుందని, ఒంటి పై సిమెంట్ కలర్ చొక్కా, బ్లూ కలర్ జీన్స్ ప్యాంట్ ధరించి ఉన్నట్లు తెలిపారు. కుడిచేతిపై అమ్మ, నాన్న, నా రాక్షసి అని పచ్చబొట్టు ఉందని పోలీసులు వెల్లడించారు. మృతుడి ఆత్మహత్యకు గల కారణాలు తెలియాల్సి ఉందని పోలీసులు చెప్పారు.

నమస్తే తెలంగాణ క్లాసిఫైడ్స్

ఓం శివదుర్గా జ్యోతిష్యం

★వీరు శివదుర్గ దైవశక్తితో కేరళ సమాధి జపం సర్వమంత్ర సిద్ధి పొంది వున్నారు. అఘోర మరియు నాగసాధువులతో కలిసి సాధన పొంది వున్నారు. ఎటువంటి సమస్యలైనా 11 రోజులలో పరిష్కారం, శివం రోడ్. ఫోన్: 9866177085.
NT-326945

OLD AGE HOME